
ఎడమచేతితో షర్టుజేబు, కు ితితో చెడ్డీజేబు బిగపట్టాడు. ఇరవై ఐదు రూపా యలు గాలిపటల్లా గాలిలో ఎగిరి కుండా ఎడమచెయ్యి చెకోడీలు చింతకాయ  నే రాలిపోకుండా కుడిచెయ్యి, ఒకటి ెండు, మూడు, నాల్గు, ఐదు,ఆరు. ఏడు, ిమిది, తొమ్మిది, పది ఒక రిక్షాను దాటా అదే వేగంతో మళ్లీ పది వరకు లెక్కిం మరో సైకిల్‌ని దాటేశాను. ఇలా లెక్కిస్తూ రోడ్డు మీద వయనిస్తున్న వాహనాలను ద టిస్తూ పరిగెడుతున్నాడు వెంకటేష్.

ి వి పేట్ నుండి కాచిగూ రేల్వే స్టేషన్  కు సుమారు మూడు కిలోమీ టర్లు   తీరుగా రన్నింగ్‌చేసి స్టేషన్‌కి       దూరంలో పట్టాల మీద కూర్చు న్నాడు   ు. తల మోకాళ్ల మీ ఆనిం చి దప్పి ఎగపోస్తూ నీళ్లునిండిన కళ్లతో ఆకాశం   క్కగా ఒక్కసారి చూ మళ్లీ




తలవంచుకున్నాడు. వాడి వయస్సు పది సం.రాలు తప్పితే పదకొండు. కోలముఖం. ఆక ర్షవంతమైన కళ్లు, ఉంగరాల జుట్టు, శరీరం శుష్కించిలేదు, లావూకాదు. కొంచెం. చిరిగిన చారలషర్టు, మాసినా తెలియని ఖాకీ చడ్డీ.

ఇప్పుడు తనకు స్వేచ్ఛ కావాలి స్వేచ్ఛ లేని జీవితం వ్యర్థం. ఎప్పుడూ నిర్బంధంలో పనులు చేస్తూ తిట్లూ రాట్ల మధ్య విసిగిపో యాడు. లేగదూడ పలుపు తెంచుకుని పరుగు దీసినట్టు, పక్షి పంజరంలో నుండి తప్పించు కున్నట్టుగా వుంది. ఊపిరి బాగా పీల్చి ఆపి 'హా' అంటూ వదిలేసి అంతాబాగుంది అనుకు న్నాడు. కాని తానెటు వెళ్లాలని ఏం జేయాలి ఈ ప్రపంచమంతా ఒకవైపు తానొక్కడూ మరో వైపు ఈ పోటీ ఆటలో నెగ్గగలడా లేదా ఇలా పరిపరి విధాలుగా వుంది మనసు.

# భూపాత్ కథ

ఆరా

సాయం సమయం. చలి చీకటికి తోడుగా లోకాన్ని చుట్టేసింది. అప్పుడే వచ్చి ఐదు పట్టాల అవతల నిలబడ్డ గూడ్సురైలు గుప్పుగుప్పున పొగ ఎగజిమ్ముతుంది. మన సంతా కలెబెడుతూ ఆ శబ్దం వెంకటేశ్‌కి భారంగా కదులుతూ పెట్టెలు మార్చుకుంటుంది. పరధ్యాన్నంగా ఉన్నా అతనికి ఆ రైలు పట్టాల మీద గాక తన శరీరం మీద పాకుతున్నట్టుగా వుంది. నేలపై పారపోసిన కిలో గోధుమల్లా గుంపుగా దోమలు వెంకటేశ్ తలమీద తిరుగుతున్నాయి. అప్పటికే కొన్ని అతని కాళ్లమీద మెడమీద వాలి సిరెంజి తొండాలతో రక్తాన్ని గుంజేస్తున్నాయ్.

ఎవరో వృద్ధుడు అటుగా పట్టాలు దాటి వెళుతూ అరే ఓ పోరగా ఒక్కో సారి రైలు ఆ పట్టాల మీదికెల్లి గూట వస్తది. లేవు. అట్ల గూసున్నవేంది సావాలని వుందా అంటూ వెళ్లిపోయాడు. వెంకటేశ్‌కి అతని మాటలేవీ వినిపించినట్టు లేదు. అది పూర్తి పరధ్యాన్నమో, అమాయకత్వమో, అసహాయత్వమో, జీవితం మీద విసుగో కాని అలా పట్టాల మీద కూర్చునే ఆలోచిస్తున్నాడు.

అటుగా దక్షిణంగా పట్టాల వెంబడి రైలులా రాత్రంతా ఎక్కడా ఆగకుండ పరుగుదీస్తే మహబూబ్ నగర్ వస్తుంది. అక్కడినుండి మరో బస్సు బాటన ఓ గంట ఎప్పుడూ సావధానంగా నడవని కుక్కలా పరుగెడితే తన ఊరు. ఊళ్లో పాడు పడ్డ పెంకుటిళ్లు. ఆ ఇంట్లో మూలన కుక్కి మంచంలో ముసురుతున్న ఈగలతో కాల్లూ, చెయ్యి పడిపోయి నోరు వంకరపోయిన రోగంతో శవంలా పడివున్న తండ్రి. కన్ను కనబడక కదిలీ కదలని ఆకారంతో అయ్యకు సేవలు చేస్తున్న అమ్మ. అన్నా వదిన పాలమూర్ లేబర్ కింద ఎక్కడపని చేస్తున్నారో. వాళ్లు దేశం నిండాపంటలు పండాలని పంటలకు నీళ్లు కావాలంటే ఆనకట్టలు కట్టాలనీ ఇక తిండి కరువుండదనీ లెండి పని చేసి దేశాన్ని బాగుచేయండి అని ఎవరో లీడర్ చెబితే కంట్రాక్టరు సారుకు అప్పుపడి లేబర్లై వెళ్లారు. రెండు సం.రాలు అప్పు తీరిందో లేదో.


వెంకటేశ్‌కి మసకమసగ్గా జ్ఞాపకం. మూడు సంవత్సరాల క్రితం అయ్య బాగున్న రోజుల్లో లేబర్ కింద వస్తె మని కంట్రాక్టరు మహేందరం సేటు దగ్గర అప్పు చేశాడు. ఆ అప్పు అమ్మ మందులకి, అన్న పెళ్లికి సరిపోయింది. అంతలో అయ్యను రోగం కాటేసింది. చేసిన అప్పు తీర్చడం కష్టమని రెండేళ్ల క్రిందట అయ్యతో మాట్లాడి మహేందరం సేట తనను పట్నం హైద్రాబాద్ తీసుకొచ్చాడు. ఈ పట్నంలో సేటుకూ, ఈ డాక్టరు సుబ్బరావు ఏంపొత్తో గాని ఇంటి పనిమనిషిగా కుదిర్చి వెళ్లిపోయాడు.

అప్పటినుండి తను బతికున్నాడో, చచ్చాడో చూసే నాధుడేలేడు. తన కుటుంబం ఏమైందో తెలియదు. ఆరు నెలల క్రితం ఏదో పని మీద వచ్చిన మహేందరం డాక్టరింట్లోనే దిగాడు. తనను చూసి కనీసం బాగున్నావా అని కూడా పలకరించలేదు. ఆయన్ని చూడగానే వెంకటేశ్‌కి ఎంతో సంతోషం కలిగింది. వెళ్లి అమాంతంగా వాటేసుకోని ఏడ్చేద్దామనుకున్నాడు. కాని అతని పద్ధతి తప్పించుకునే దొంగ చూపులు డాక్టరు పక్కన కూర్చున్న విధానం చూసి గుండె రాయి చేసుకున్నాడు. అంతేకాదు డాక్టరు తల్లి చిట్టెమ్మ అతన్ని మాట్లాడ నిచ్చింది కాదు. ఏదో పని పురమాయించి పొయ్యిదగ్గర నుండి కదలనివ్వలేదు. అతను వెళ్లిపోతూనన్నది చెప్పి వెళతాడనుకున్నాను. అదీ జరగలేదు. వెంకటేశ్ గదిలో నుండి వచ్చేసరికే అతను లేడు.

వెంకటేష్‌టేశ్ ఎంతో బాధ పడ్డాడు. మేడ పైన ఉతికిన గుడ్డలారేస్తూ తన వసనమంత కన్నీళ్లతో తడిపి మనసంతా పిండుకున్నాడు. కొంచెం తేలికనిపించింది. ఎవరికీ తెలియకుండ మళ్లీ మామూలుగా మెట్లు దిగి నవ్వుకుంటూ వచ్చినా చిట్టెమ్మ అదీ గమనించి" ఎందుకరా పడ్డావ్ ఏం కొంపలు తగల పడ్డాయనీ తిన్నది అరగకుండా మూడు పొద్దులా పందిలా మెక్కుతూ ఇంకా ఏడుపెందుకూ అతను వెళ్లి మీ వాళ్లతో మేం బాధలు పెడుతున్నామని చెప్పాలనా నువ్వు తక్కువోడివేంగాదు. ఇలా ఏడ్చి బెదిరిస్తావనే నీ బదులు మీ వాళ్ల గురించి అన్ని అడిగి మంచిగానే ఉన్నారని తెలుసుకుని అతన్ని వెళ్లమన్నాను" అంది.

ఆ మాటలు విన్న వెంకటేశ్‌కి మళ్లీ దుఃఖం ముంచుకొచ్చింది. "ఆ చాలు చాలు పిలిస్తే వస్తాయి కన్నీళ్లు. ఆ కంచాలన్నీ అట్లా పడేశావ్. కడిగేయ్ వెళ్లు" అంటూ వంటగదిలోకి వెళ్లింది.

ఆ రోజే సాయంత్రం డాక్టరు సుబ్బారావు భార్య పద్మమ్మ "ఏంరా వెంకటేశ్ నీ వాళ్లను చూడాలని ఉందా నీ వాళ్లెంత దయలేని వాళ్లురా సంవత్సరంన్నర కావొస్తుందిగదా ఒక్కసారన్నా నిన్ను చూడ రాలేదు అని మాటమార్చి పోనీలే వాళ్లకేం పనులున్నాయో చూడు. ఈ మహాతల్లి నీ అత్తగారు నీ చేత బాగా అరవ చాకిరీ చేయించుకోమరిగింది. నిన్ను మాత్రం తానుగా పంపించదు. ఇవాళ్ల మధ్యాహ్నం ధైర్యంచేసి నీ గురించి నిన్ను నీ ఊరికి పంపిస్తే ఒకసారి నీ వాళ్లను చూసి వస్తావని ఆమెను అడిగిచూశాను నన్ను దులిపేసిందనుకో నువ్వు వెళితే మా నాన్నని పిలిపించి పనిచే



యిస్తుందట. ఆమె అన్నవన్నీ ఎందు గ్గానీ నిన్ను మాత్రం మీ ఇంటికి పంపేలా లేదురా అందుకే ఒక పని చేయ్ నేను డబ్బులిస్తాను ఆమెకు చెప్పకుండా ఊరికెళ్లిరా. వారం రోజు లుండి మళ్లీ వచ్చేయ్. ఇక పనా నా చేత నైంది చేస్తా అంది అత్తకు వినపడకుండ.


ఆ క్షణంలో వెంకటేష్‌కిఆమె కన్న తల్లిలాగే కనిపించింది. ఆ రోజే వెళ్లిపోతే బా గుండేది. ఈ బాధలన్నీ తప్పేవి. పద్మమ్మ వెంకటేష్‌కి మంచావిడే. ఎప్పుడూ తిట్టేది కాదు, కొట్టేది కాదు. తను ఏ పని చేస్తున్నా తోచిన సహాయం చేస్తుంది. అత్తకు తెలి యకుండా చాటుగా పిల్లలతో సమానంగా తినుబండారాలు పెడుతుంది. అప్పుడప్పుడు ఆడుకోనిస్తుంది. వెంకటేష్ ఈ ఇంటికి వచ్చేనాటికి ఇద్దరు పిల్లలేవుండి అప్పుడామె పొట్టతో వుండింది. తర్వాత మరో చిన్న పాప పుట్టింది. పాప ఎక్కడున్నా దొడ్డికి పోతే చిట్టెమ్మ వెంకటేష్‌తో తీయించేది. ఆ పనికి పద్మమ్మ వ్యతిరేకించేది. నేనున్నానుగా అనేది. పద్మమ్మ పనివాణ్ని పనివాడుగా కాక ఇంటి మనిషిగా చూస్తుంది.

కాని, అత్తముందు ఆమె కుక్కిన పేనే. ఇప్పటికి తను ముగ్గురు పిల్లల తల్లయినా అలా అత్తకు భయపడడం వెంకటేష్‌కి వింతగా తోచేది. ఆ ముసలి అత్తను ఈడ్చి వాయిక వాయిస్తే బాగుండును అని పించేది. కాని అట్లా చేయరేం బహుశ ఆమె పేర ఇంటి నుండి వచ్చిందేమో వాళ్ల అయ్య ఇంకా కట్నం డబ్బు బాకీ ఉన్నాడేమోపాపం అను కున్నాడు.

డాక్టరు సుబ్బారావు వెంకటేష్ కళ్లకి సొరకాయ లాగ నిండు మనిషి. గిల్లితే రక్త చిందుతుందేమో అనుకుంటాడు. డాక్టరన్న పేరేగాని అతని దగ్గరకు రోగులు ఎప్పుడూ రారు. ఎక్కడో గ్రామంలో బాగా భూము లున్నట్టున్నాయి. అలా ఊరినుండి వచ్చిన తండ్రి వ్యవసాయంచేయించి తెచ్చిన ధాన్యం డబ్బుల తోనే సంసారం సాగుతుంది. డాక్ట రు తండ్రి ప్రతి పంట కోతలే పోయాక వచ్చి డబ్బొగట్రా చేతినిండా ఇచ్చిపోతాడు. అవీ తల్లి చేతిలోనే వుంటాయి. అధికారం పూర్తిగా తల్లిదే. ఆ తల్లి వెంకటేష్ పాలిటి రాక్షసి.

డాక్టర్ ఎప్పుడూ వెంకటేష్‌ని ఓరెంకా అని పిలుస్తాడు. మంచినీళ్లు కావాల న్నా పెన్ను కావాలన్నా పేపర్ కావాలన్నా ముందు 'ఓరెంకా' అనక తప్పదు. ప్రొటీనూల్స్, బోర్న్‌విటా తాగిన కప్పు సైతం క్రింద పెట్టాలన్నా కష్టమే. వెంకటేష్‌ని పిలచే చేతి కిస్తాడు. లేదా భార్యని పిలుస్తాడు. 'ఓరెంకా' అని పిలిస్తే బాగుండదని ఒకసారి పద్మమ్మతో అమ్మా సారు నన్నెప్పుడూ ఓరెంకా అనే పిలుస్తారు. వెంకటేష్ అని పిలిస్తే బాగుంట దిగదా అని అడిగాడు.

"రోలు వెళ్లి మద్దెలతో చెప్పుకున్నట్టు సారు సంగతి నన్నడుగుతున్నావా ఆ యనం తేలే పొద్దంతా నన్ను దద్దమ్మా అంటూ పిలుస్తారు. నీకు తెలుసు. రాత్రైతే నీకు తెలు పదు పద్దూ, ముద్దూ అంటూ పలకరిస్తూ ప్రేమ ఒలకపోస్తారు. ఇక నిన్ను ఎలా పిలి స్తే ఏం ఊఁ అను సరిపోతుంది అంది.




సారంటే ఈమెకూ పెద్దగా ఇష్టముండదు అనుకున్నాడు వెంకటేష్.

వానికి ఒకే స్నేహితుడున్నాడు వాడు కిరాణా కొట్టు 'ఛోటే' ఎప్పుడు వస్తువులు కొనుకురాను వెళ్లిన ఛోటేతో ఓ నాల్గు మాటలు మాట్లాడి వస్తాడు. చిట్టెమ్మ తన ను ఎలా ఏడిపించి పనిచేయిస్తుందో, ఎలా తిండి తింటూ కూర్చుంటుందో చెప్పుకుం టాడు. చిట్టెమ్మ ఇంట్లో లేంది చూసి ఛోటే కూడా వచ్చి వెంకటేష్‌తో సుబ్బారావు సంగ తంతా అడుగుతూ మంతనాలాడుతాడు. ఛోటే కిరాణా షాపుకి అప్పుడప్పుడు ఒక అరవై యేండ్ల వృద్ధునితో గూడా వెంకటేష్‌కి పరిచ యమైంది. ఆమనోలాయర్ వెంకటేష్‌ని చూడగానే ఏంరా అబ్బాయ్ బాగున్నావా భోజనం చేశావా వెరీగుడ్ బాగా తినాలి నన్ను కాస్తా రోడు దాటించవూ అంటూ రోడ్డు దాటిస్తుంటే చూడూ డ్రైవింగ్ లైసె న్సు లేని వెధవలంతా ఆటోలు, కార్లు స్కూటర్లు నడిపిస్తున్నారు. వీళ్లందరిని బొక్కలో వేయించాలి అంటాడు. ఎక్కడైనా మైక్ పెట్టి పాటలు పాడుతున్నా సౌండ్ బాక్సులు పెట్టి రికార్డ్స్ వేస్తున్నా ఓరే అబ్బాయ్ ఆ దరిద్రపు పాటలు వింటున్నా నా ప్రాణం తోడేస్తున్నారోయ్. వీళ్లమీద న్యూసెన్స్ కేసుపెట్టి ఆర్నెళ్లు జైల్లో ఇరికిం చాలి అని విసుక్కుంటాడు.

ఆయన పద్ధతి వెంకటేష్‌కి ఎప్పుడు అర్థమయ్యేది కాదు. ఐనా నివేవాడు ఒకసారి మీ పేరేంది తాతా అని అడిగిచూశాడు ఆయన బోసినోర్తుతో నవ్వి నా పేరా... నా పేరు బచావో అన్నాడు. అర్థం కాలేదు. ఇదో రకం పేరేమో ఏ ఖండేశం ఎక్కడో అక్క డ అట్లా పేర్లుంటా ఏమ అనుకోని ఐనా అనుమానం తో బచావో అంటే ఏందని ఛోటేని అడిగాడు. నవ్వుతూ వాడు చెప్పా డు బతికి చద్ద వకీలుగారు ఆయన, అందులో నుండి ఒక్కో అక్షరం తీసి బచావో అని చెప్పు కుంటాడని. ఈ బచావో పరిచయంతో వెంక టేష్‌కి కొంత మేలే జరిగింది. ఏ విషయంలో నన్నా అనుమానామున్నా ప్రపంచం గూర్చిన ధర్మసం దేహాలు పీడిస్తున్నా వెళ్లి అతన్ని అడుగుతాడు. ఆ ముసలి ప్రాణానికి చి న్నచిన్న పనులు చేసి పెడతాడు. అదీ వీలు

న్నప్పుడు మాత్రమే.

మధ్యాహ్నం ఒకనాడు చిట్టెమ్మ పడకోగానే వెంకటేశ్ పనేంలేదని అలాన్నే మాట్లాడి వద్దామని బచావో దగ్గర కెళ్లాడు. ఆయన తన పాత నల్లకోటు కుట్టుకుంటున్నాడు. కనిపించీ కనిపించని కళ్లు. అద్దాలు కూడా పగిలి పోయి చూపు అసలే ఆ... కుంది. అంతగా చినిగిపోయిన కోటు ఎందుకు కుట్టాలా అనుకుం టూ వెంకటేశ్ అడిగాడు తాతా ఎందుకు ఆ పన్కిరాని కోటు కుడుతున్నావ్ అని.

దానికి సమాధానంగా "అరే బాబా ఈ రోజుల్లో కోర్టుల్లో న్యాయం గొంతు చి... గిపోయిందిరా న్యాయస్థానాలమీదున్నవిశ్వాసం పూర్తిగా నశించి నాశనమౌ తుంది. ఈ నల్లకోటు నాలుగున ముసిలిదైన వ్యవస్థకు ప్రతిరూపం. దీన్ని తగలేయాలి, కాని కొందరు కిందామీదా పడి కుట్టి బాగు చేయాలని వె... ఆ లోచనలు చేస్తున్నారు. నేనా కొత్తది కొనే ధైర్యం లేనివాణ్ని వయసుడిగిన... న్ని... ఏమన్నా బాగుంటుందేమోనని కు... తున్న తాత చెపుతుంటే వీడు వింటున్నాడు. చూడూ నేను అడ్వకేట్‌నై ఓపికతో వా... చినన్ని రోజులు న్యాయమేనని మొండి కేశాను. అన్యాయాన్ని న్యాయమని వాదించలేను. అందుకే నా వాళ్లు నాకు దూరమయ్యారు. నా భార్య కూడా నానుండి దూరమై ఏ... నడితోన లేచిపోయింది. నన్నందరూ తి... కున్నారు ఆస్తి అంతా కరిగిపో యింది. పనే ఒక్కటి మాత్రం నిజంరా బాబూ న్యాయాన్ని గెలిపించాలనే లాయర్లు కొందరుంటారు. వాళ్లు గెలవాలి. ఎందుకో నేమాత్రం ఓడిపోయాను..."

అతను చెప్తున్న మాటలు ఒక్కటి గూడ వెంకటేశ్‌కి అర్థం కాలేదు. దిక్కులు చూడసాగాడు. తర్వాత అతను కుట్టేదిక్కు చూపి తాతా అట్ల పనిమట్ల ఇడిసి పెట్టుకు ద్దున్ననేంది"

"అదే నిజమా కంళ్లద్దాలు పాడయ్యాయిరా బాబూ మధ్యల వదిలేశానా" అన్నారు. మరీ దగ్గరగా కుట్టుని చూస్తూ ... కుతున్న చేతులతో.

"తాతా మా చిట్టెమ్మ గారి అద్దాలు బాగున్నయ్ ఇప్పుడామె గురక నిద్రలో ది. తెచ్చియ్యనా".

"మీ అమ్మగారి అద్దాలు నాకెందుకురా అవి నాకు కనబడాయో లేదో నిద్రలే స్తే ఆమెకూ కావాలి..."

"ఇప్పుడామె లేవదు తాతా నాల్గింటలకు లేసి అరే మొద్దూ ఎక్కడ చచ్చావురా పాలు వెచ్చవేసి బోర్నవిటా కలుపుకురారా అని పిలుస్తది. పైనా రోజంత అద్దాలు పెట్కోదు తాతా పొద్దుగాల పొద్దూకంగానే. అదీ ఆ భగవద్గీత అనే పుస్తకం చదివేటప్పుడు సరిగా వేదన్నా సక్కన చదువదు నన్నూ, నా పనిని తిట్టుకుంట అంటూ తాత పిలుస్తున్నా వినక పరిగెత్తుకెళ్లి ఐదు నిమిషాల్లో ద్దాల తెచ్చి ఇచ్చాడు.

అవి తొడుక్కొని చూస్తూ "డాక్టర్ల ప్రకారం మరొకరి అద్దాలు పెట్టుకో కూడదురా బాబూ పైనా మన దరిద్రం మనకు తొడిగిస్తుంది బాపన్నాయ్‌రోయ్ అన్నాడు.

"కొత్తయి కావాల్నంట ఇవి ఎప్పుడో మూలకు పారేస్తది. అప్పుడు ఇవిడెను నీ కే అమ్మమని చెప్త తాతా తక్కువధరకిప్పిస్త"

విని ఆయన నవ్వారు గాని మరే మాట్లాడలేదు. పది నిమిషాలు కూర్చుని అద్దాలు తీసుకుని బయలుదేరాడు వెంకటేశ్.

ఇంటికి వెళ్లగానే ఓ ఆడమనిషి ఐదేండ్ల బాబును ఎత్తుకొని వుంది ఏడుస్తూ . పక్కనే ఆమె భర్త కాబోలు డాక్టర్ని తిడుతున్నాడు. తలుపు తీసిలేదు వెంకటేశ్ బెల్ నొక్కగానే పద్మమ్మ తలుపుతీసి వీడు లోపలికి వెళ్లగానే టక్కున మూసింది. ఇదంతా వాన్ని తికమక పెట్టింది. ఆశ్చర్యంగా పద్మమ్మకేసి చూ శాడు. ఆమె ఏదో రహస్యం చెప్తున్నట్లుగా డాక్టరు గారు ఇంట్లో లేరని చెప్పామ అంది.

"ఏమైంది"


"రాత్రి ఇంజెక్షన్ చేస్తే ఆ కుర్రాడి చెయ్యి బాగా వాచిపోయిందట. వాళ్లు ఈయన్ని తిట్టి అడగడానికొచ్చారు".

వెంకటేశ్‌కి ఇదేం కొత్తగా తోచలేదు లోపలి గదిలోకి వెళ్లి అద్దాలు టేబుల్ సొరుగులో వేసి చిట్టెమ్మని నిద్రలేపితే అంతా సర్దుకుంటుందని" అమ్మగారూ , అమ్మగారూ" అని లేపి విషయం చెప్పాను. ఆమె నిర్లక్ష్యంగా "ఐతే ఏమట " అంటూ లేచి బాత్‌రూం వైపు నడిచింది.

వీడు బయటకొచ్చి వాళ్లను చూశాడు అయ్యా దేశమ్మీద ఈ డాక్టరే దొరికిండా ఇంకెవ్రు లేదా ఏదో ఒచ్చిండ్రు అని మెల్లగా చెప్పి లోపలికి వెళ్లిపోయాడు.

చిట్టెమ్మ విశ్వరూపం దాల్చివచ్చి ఆ ఇద్దరు భార్యాభర్తల్ని నోటికొచ్చినట్లు తిట్టి అదరగొట్టి ఐదురూపాయలిచ్చి పంపే సింది. ఇంట్లోకి అడుగు పెడుతూనే ముందు చీపురందుకొని వెంకటేశ్‌ని రెండు తగిలించింది.

వాళ్లకి అదా నీవు చెప్పే హితోపదేశం. నా ఇంట్లో తింటూ నాకే నామం పెడతావురా దొంగ లంజాకొడకా. ఇది రెండో సారి మళ్లీ ఇట్లా చెప్పావంటే వాళ్లంతా వాతలు పెడతా జాగ్రత్త" గుడ్లురి చూస్తూ వార్నింగ్ ఇచ్చింది.



వాళ్లేం చెప్పారో కాని వీడి వీపు మాత్రం మోదిగి చిటపటలాడింది. తర్వాత రెండు, మూడు రోజులు గడిచాయి. ఆ రోజు ఇద్దరు బంధువుల ఇంటికొచ్చారు. బాయిలర్ కోడి మాంసం తెమ్మని చెప్పి పంపించింది చిట్టెమ్మ. తెచ్చాక పొయ్యిమీద పెట్టిన మాంసం ఎంతకూ ఉడికింది కాదు ఏంరా కూర ఎంతకూ ఉడకకుంది. బాయిలర్ కాదా అని అడిగింది.

"కాదమ్మగారూ" అన్నాడు వెంకటేశ్.

"బాయిలర్ ఎందుకు తేలేదు" కోపంతో అడిగింది.

వాడు ఎంతకూ సమాధానం చెప్ప లేదు. చిట్టెమ్మకు మండి రెండు వాయించి చెవ్విపట్టి గట్టిగా మెలేసింది. అప్పుడు ఏడుస్తూ అమాయకంగా చెప్పాడు.

"నాకెందుకో బాయిలర్ కోడిని ఎప్పుడు జూసినా డాక్టరుగారు గుర్తుకొస్తారు. ఆయన బైలర్ కోడి లెక్క అవతారం ఎత్తి ఒకటి రెండు పార్లు కలం కొచ్చిండు గూడ. అందుకే దాన్ని కోస్తుంటే నాకు బాధగవిపిస్తది. మీరేమన్నవరేగని తేవంటే తేని తేలేదు"

చిట్టెమ్మకి ఎక్కడలేని ఆశ్చర్యం వేసింది. దాని తర్కం అప్పలు అర్థంకాలేదు. ఐనా ఆ కోడిని జూస్తే డాక్టరు బాబెందుకురా నీకు గుర్తుకొస్తాడు మొద్దు మొఖమా" అడిగింది.

వాడు ఏడుస్తూనే చెప్పాడు బాబుగా రెప్పుడు పాటిటిన కోడిలెక్క బొర్రగుంటారు. కుదురుగ గరిపెస్తరు ఏ పనీ చెయ్యరు. మంచి తిండే తింటరు. పన్న పూస నెయ్యి తేనె బందరు లడ్డూలు కాజు పప్పులు పండ్లు పెరుగుగడ్డలు బలంగోలీలు టానిక్కులు బొక్కలేని మాంసం కూరగిసొంటివన్నీ తింటుంటే నాకు ఆయన్ని జూస్తే ఎటూకదలని బైలర్ కోడి యాదకొస్తది.


"ఓరినీ కళ్లుమండా నాకొడుకు నీకు బాయిలర్ కోడ్రటా ఉండనీ పని జెప్తా అంటూ కొడుకు ప్యాంటు నడుం బెల్టు తీసి చితకగొట్టింది. నీ కళ్లు కాకులు పొడవా అంది అందుకే తన కొడుకు ఈ మధ్య పలుచబడుతున్నాడనీ తిట్టింది. ఆ రోజు వెంకటేశ్ దెబ్బల మంట తాళలేక సాయంత్రం వరకూ ఏడ్చుకుంటూ పంచేశాడు.

ఆమె తత్వమేంటో వాడికి ఇప్పటికీ అర్థం కాలేదు. పిచ్చిదేమో ననుకున్నాడు. వచ్చిన కొత్తలో వారం పది రోజులు మాత్రమే ఎంతో ప్రేమగా చూసింది పదోనాడు అమ్మా అని పిలిస్తే అరే నీకిక్కడ అమ్మా బొమ్మా ఎవరూలేరు. బాగా గుర్తుంచుకో వన్ను అమ్మగారూ "అనాలి" అంది.

ఆరోజు నుంచే వెంకటేశ్‌కి భయం ప్రారంభమైంది. అంతేగాదు "నీ మీద మూడ వేల రూపాయల అప్పు ఇచ్చాం. మవ్వేం పుణ్యానికి మా దగ్గర పని చేయడం లేదు. చెప్పినట్లు చేయాలి అంతే" అని ఆమె క్రమశిక్షణ గూర్చి చెప్పిన ఉపన్యాసం వాడికింకా గుర్తుంది.

అసలు తనను చిట్టెమ్మ మనిషిగా చూసిన రోజులు చాలా తక్కువ. వచ్చినప్పటి నుంచి ఇంచుమించు రోజూ ఏదో ఒక విధంగా బాధ పెడుతూనే ఉంది. తనివా డంటే ఎందుకింత పగో ఎన్నిసార్లు ఆలోచించినా లాభం లేకపోయింది. ఆమెను మంచి అనే వాడు ఒక్కరన్నా ఈ ప్రపంచంలో ఉన్నారా అనుకునేవాడు. అతనంటే అస్సలు కనికరం చూపదు. తెల్లవారు ఐదుగంటలకు నిద్రలేస్తే రాత్రి పది పదిన్నర వరకూ పనులే. వంట పనీ గుడ్డలుతకడం ఇల్లు తుడ్వడం బజారు నుండి వస్తువులు తేవడం వచ్చిన చుట్టాలకు సేవలు చేయడం మధ్యాహ్నం అరగంటన్నా కూర్చోనీకుండా ఫ్రిజ్, టేబుల్, అలమారాలు, టీవీ పరిశుభ్రంగా తుడ్చిపెట్టమంటుంది. ఆమె మాత్రం ఎప్పుడూ వంటగది గడపలో కుర్చీలో కూర్చొని అన్ని పనులు పురమాయిస్తుంది. నిమిషం ఆలస్యమైనా తిట్లు తప్పవు. ఎక్కువగా కేకలేసిన రోజున డాక్టరుగారొచ్చి అమ్మా నీకు బీపీ వుంది సుగరు ఉంది ఎక్కువగా స్ట్రైన్ తీసుకోకు అంటారు. అంతేగాని ఆమెకు ఎప్పుడూ ప్రతిఅర్థగంటకూ మూత్రానికి వెళ్లే రోగం వుందని ఇంకా అతనికి తెలియదు. ఇన్ని రోజులున్నా ఇది ఇంకా చాదవేం అని వెంకటేశ్‌కి, ఆ ఇంటి కోడలు పద్మకి ప్రశ్న గుర్తు.

ఇట్లా సుమారు రెండు సంవత్సరాలు బాధపడ్డారు వెంకటేశ్. అవి సంక్రాంతి రోజులు. పిల్లలందరూ గాలిపటాలు ఎగరేస్తున్నారు. ఈ సంవత్సరం కొత్తగా మేడలపైన లౌడ్ స్పీకర్ పెట్టి గాలిపటాల ఆకాశ యుద్ధాల్ని రనింగ్ కామెంట్రిలాగ చెపుతూ డబ్బున్న వాళ్లు ఆనందాన్ని అనుభవిస్తున్నారు. డబ్బుల్లేని కుర్రకారు కొంతమంది బతిమాలి బామాలో ఏదో ఒక కాని పని చేసో ఆ జల్సాలో పాలు పంచుకోవాలన్న తాపత్రంలో ఉన్నారు. పతంగులు చూడాలని వెంకటేశ్ కోరిక. పద్మమ్మ పిల్లలతో తల్లిగారింటి కెళ్లింది. పనిభారం రెండింతలైపోళ్లు బదులు నంద పాళ్లు తనమీదే పడింది. ఐనా ఆకాశంలో ఆడుతున్న గాలిపటాల్ని కిటికీగుండా అప్పుడప్పుడు చూస్తున్నారు. మరో వైపు చెప్పిన పనికి ఏ మాత్రం ఆలస్యం జరిగినా నెత్తిని మొట్టికాయలు పడతాయని భయం. ఈరోజు చిట్టెమ్మ బ్రహ్మరాక్షసి మీద వెంకటేశ్‌కి విపరీతంగా కోపముందు.



ఐనా ఏమీ చేయలేని స్థితి.

అనుకోకుండా డాక్టరు స్నే తులు ఇద్దరు ఎక్కడినుండి ఊడిపడ్డారు. డాక్టరు ఇంట్లోలేడు. తల్లి చిట్టెమ్మ వాళ్లకి అన్ని మర్యాదలూ చేసింది. చూస్తుంటే ఎంతో దగ్గరి వాళ్లలా ఉన్నారు. ఒకడు త్తుగా పొడుగ్గా ఆరోగ్యంగాఉంటే మరో అతను చిక్కి శల్యమై వున్నాడు. అతను ఎ ప్పుడూ దగ్గుతుంటాడు. చేతులనిండా పుండ్లు పగిలి అసహ్యంగాసొవకారుతున్నాయి.వాళ్లకి ాయం త్రపు అల్పాహారంగా అరిశెలు, కా ఫ్రాస, రవ్వలడ్డూలు పెట్టామని చెప్పింది వేరు వేరు ప్లేట్లలో పెట్టాడు వెంకటేశ్ పొడ గాటి వ్యక్తి అన్నీ తిన్నాడు కాని రోగి మాత్రం ఇంచుమించు అన్నీ వ లేశాడు కొద్దికొద్దిగా చవిచూసి.

వాళ్లు వెళ్లిపోయాక చిట్టెమ్మ ఆరోగి వదిలేసిన పదార్థాలు వెంకటేశ్‌ని ి మని ఇచ్చింది. జ్ఞాపకమొస్తేనే డోకొచ్చేల వున్న పరిస్థితిలో ఎలా తినాలో ఇ బ్బంది వుంది వాడికి. తినవంటే తినవని వాటి అలా వంట గదిలోనే వుంచే శాడు. గం నుండి ఎప్పుడు అడిగినా తింటానమ్మగారు ంటూ ఏదో మాట మార్చి ప్రయత్నించా . ఆమె మొండికేసింది వీడు ఎట్లా తినడో చూస్తా నని. ఆమె లేంది చూసి అవ్వన్నీ కిటికీ గుండా బయట పారేద్దామన్న ప్రయ త్నంలో వుండి చివరకు పారేస్తూ దొరికి యాడు. ఇక భయంతో వణికిపోక తప్పిం కాదు. ఇంత ఒళ్లు బలిసివున్నావురా అం గా తల వెంట్రుకలు పట్టి పీకింది రక్కి . చెం పలు వాయించింది. ఐనా కోపం చ రలేదు. ఇక చివరి ఆయుధం వాతలు పెట్ట ని గరి టని పొయ్యిలో మంటలో ఎర్రగా చేసింది. అప్పుడే ఆమెకి మూత్రం రావడ , తిట్టు కుంటూనే ఆమె బాత్‌రూం వైపు డవడం సంభవించింది. ఇక వెంకటేశ్‌కి తప్పనిస రిగా వాతల వాతన పడతావనే భ ం ఒక వైపు తెగింపు మరోవైపు ప్రతీకార జ్వలిం చాయి. మూత్రం చేయగానే నీరసి చి వచ్చి టంచెమగా వంటగది గడపలో ఉ  కుర్చీ లో ఆమె కూర్చుంటుంది. ఇది వ చి అవ కాశం కాలి ఎర్రగా వున్న గరిట కుర్చీ మీద వుంచేశాడు. ఒక్క నిమిషంలో వండిన పదార్థాలన్నీ టికీగుండా బయటికి పారే శాడు. కొన్ని మ్మరించాడు. డబ్బాలో వున్న చెకోడీలు జే లో నింపుకున్నాడు. వెం టనే లోపలి గది నుండి సొరుగులో వున్న చిట్టెమ్మ క ్ణాలు తీసుకొని బయటికి పరు గుతీశాడు.

తిన్నగా కిరాణాకొట్టు దగ్గర ఫోటే

## ఆశావాదం

అపజయ—

నన్ను ముద్దు పెట్టుకున్నప్పుడు,
అవమానంతో
ముఖం దాచుకోవాలనిపించదు!
తలెత్తి—
ఆలోచనల
అనంతంలోకి విసరాలనిపిస్తుంది!
విజయాన్ని వేటాడి పట్టుకుంటాయని!

—జ్యోత్స్న

తో రెండు మాటలు మాట్లాడి వాడితో కలి సి బచావో ఇంటికొచ్చాడు. బచావో అదే వల కరింపు అ కేసుల విషయాలు మా ట్లాడు తున్నాడు అతనికి అద్దాలు ఇచ్చేస్తూ అమ్మ గారు కొత్త కళ్లద్దాలు తెచ్చుకుంది మొదలు కొన్నప్పుడ ఇవీటికి నూరు రూపాయలైన వట. ము్ప్ప రూ పాలిస్తే నీకు ఇచ్చిర మ్మంది తాతా అన్నాడు. ఆ మాటకు ఫోటే వంత పాడాడు .

అద్దాలు బాగానే ఉన్నాయిరా బాబూ ఆమె ఇచ్చిరమ్మంటే సరే మీరు అబద్ధం చెప్పారంటే మీ మీద తెఫ్ట్ కేసు పెట్టి ఇద్ద ర్నీజైలుకి పంపిస్తా. కొన్నందుకు నాకూ పడు తుందిలే శిక్ష అంటూ" కళ్ళద్దాలను బాగా పరీక్షించి నేను కొత్తవి కొనే పరిస్థితిలో లేను. ఇవికొంటే పరీక్షించి కళ్ళు పాడైపోతాయా మోనన్న అనుమానముంది. ఐనా అట్లా వుంచేద్దాం మీరు నా స్నేహితులేగా నామం చికే చెబుతారు అంటూ ముప్పై రూపాయ లిచ్చేశాడు.

అవి చేతికందగానే వస్తాం తాతా అర్జం టుగా పనుంది అంటూ ఇద్దరూ బయూ టికి పరుగు తీశారు. వెంకటేశ్ చివరి చూపుగా ఫోటేని బాగా చూసి బలవం తంగా ఐదు రూపాయలు వాని జేబులో కుక్కేశాడు.

అదే పరుగు ఇక్కడ కాచిగూడా స్టేషన్ పట్టాల మీద ఆగింది. తల్లిదండ్రులను చూడాలని ఉన్నా సేటు మళ్లీ పట్టుకుంటా డని, ఇప్పటికి మాత్రం ఇంటికి వెళ్లొచ్చు అనుకున్నాడు. దక్షిణం దిక్కు వెళ్లలేదు. ఇటు అంబర్‌పేట్ రాదు . తాను హోటల్ వర్క ర్‌గానన్నా బతకగలడు. కష్టపడి బతికే వాళ్లకు ఎక్కడున్నా కష్టాలు తప్పవనిపించి లేచి మెల్లగా స్టేషన్‌మేన్ రోడ్డు మీద నిండుగా మాల్ నింపుకొని లారీ ఎటు వెళుతుందా అని ఆరా తీస్తున్నాడు.

